భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

9, సెప్టెంబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

బిగ్‌బాస్-10 ఓటింగ్‌లో ఊహించని ట్విస్ట్.. టాప్‌లో ఆ ఇద్దరే!



భారత్ సమాచార్, హైదరాబాద్: బుల్లితెరపై అసలైన ఎంటర్టైన్మెంట్ హంగామా మొదలైంది. 'అగ్నిపరీక్ష' ముగిసిన వెంటనే ప్రారంభమైన బిగ్ బాస్ సీజన్ 10 తొలిరోజు నుంచే గొడవలు, డ్రామాలతో ఆసక్తిని పెంచుతోంది. అయితే మొదటి వారంలోనే బిగ్ బాస్ ఊహించని మాస్టర్ స్ట్రోక్ ఇచ్చాడు. హౌస్‌లో ఉన్న మొత్తం 16 మంది కంటెస్టెంట్లను నామినేషన్లలోకి పంపి, వారి భవిష్యత్తును పూర్తిగా ప్రేక్షకుల ఓట్ల చేతుల్లో పెట్టాడు. ప్రస్తుతం అందుతున్న ఓటింగ్ ట్రెండ్స్‌లో రోహిత్, ముఖేష్ గౌడ అగ్రస్థానంలో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మొదటి రోజు నుంచే ఎవరి ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో ఈ ఓటింగ్ ద్వారా స్పష్టమవుతోంది.

ప్రస్తుత ఓటింగ్ సరళిని పరిశీలిస్తే మేల్ కంటెస్టెంట్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. టాప్ 6 స్థానాల్లోనూ పురుష కంటెస్టెంట్లే ఉండటం ఆసక్తికరంగా మారింది. 'అగ్నిపరీక్ష' ద్వారా ఫాలోయింగ్ సంపాదించుకున్న రోహిత్ ప్రస్తుతం టాప్ పొజిషన్‌లో కొనసాగుతున్నాడు. హౌస్‌లోకి వచ్చిన వెంటనే త్రిగుణ్ సహా కొందరు కంటెస్టెంట్లు అతడిని టార్గెట్ చేయడంతో ప్రేక్షకుల్లో సింపతీ కూడా కలిసొచ్చినట్లు కనిపిస్తోంది. 'గుప్పెడంత మనసు' సీరియల్ ఫేమ్ ముఖేష్ గౌడ తనకున్న ఫ్యాన్ ఫాలోయింగ్‌తో రోహిత్‌కు గట్టి పోటీ ఇస్తూ రెండో స్థానంలో ఉన్నాడు. ప్రశాంతమైన ప్రవర్తనతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నాడు. జబర్దస్త్ రామ్ ప్రసాద్ తన కామెడీ టైమింగ్‌తో మూడో స్థానంలో కొనసాగుతుండగా.. అమన్ మసూద్ 8 శాతం, త్రిగుణ్ 7 శాతం, కృష్ణుడు 7 శాతం ఓట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

మహిళా కంటెస్టెంట్లకు మాత్రం తొలివారం ఓటింగ్ కొంత నిరాశ కలిగిస్తోంది. టాప్ 6లో ఒక్క మహిళా కంటెస్టెంట్ కూడా లేకపోవడం గమనార్హం. సింగర్ ఝాన్సీ, దేబ్జానీ చెరో 6 శాతం ఓట్లతో 7, 8 స్థానాల్లో కొనసాగుతున్నారు. వీరి తర్వాత జబర్దస్త్ నరేష్ 5 శాతం, యాంకర్ వర్షిణి 4 శాతం, టెంపర్ వంశీ 3 శాతం ఓట్లతో ఉన్నారు. చరణ్, షాలిని, చైత్ర రాయ్ చెరో 2 శాతం ఓట్లు సాధించగా.. సృష్టి, యాంకర్ సుధీర్ చెరో 1 శాతం ఓటింగ్‌తో అట్టడుగు స్థానాల్లో నిలిచారు. దీంతో వీరిద్దరూ ప్రస్తుతం డేంజర్ జోన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తొలివారం కావడంతో కంటెస్టెంట్ల హౌస్ పర్ఫార్మెన్స్ కంటే బయట ఉన్న ఫ్యాన్ బేస్ ఓటింగ్‌పై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది.

అయితే బిగ్ బాస్ హౌస్‌లో ఓటింగ్ ట్రెండ్స్ ఎప్పుడు ఎలా మారతాయో చెప్పడం కష్టం. రాబోయే టాస్కులు, గొడవలు, ఎమోషనల్ మూమెంట్స్, కంటెస్టెంట్ల అసలు వ్యక్తిత్వం బయటపడే కొద్దీ ఓటింగ్ లెక్కలు పూర్తిగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్స్ ప్రకారం సృష్టి లేదా యాంకర్ సుధీర్‌లో ఒకరు తొలివారంలోనే ఎలిమినేట్

అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. కానీ వారాంతానికి ముందు పరిస్థితి మారే అవకాశాలు కూడా ఉన్నాయి. 16 మంది కంటెస్టెంట్లలో ఎవరు తమ స్థానాలను నిలబెట్టుకుంటారు?

ఎవరి ఓటింగ్ ఒక్కసారిగా పెరుగుతుంది? తొలి వారంలోనే హౌస్‌ను వీడే ఆ దురదృష్టవంతమైన కంటెస్టెంట్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది.

© 2026 Bharath Samachar